సంతకం ఫోర్జరీ చేసి..

విద్యుత్ శాఖ ఉద్యోగికి 25 లక్షలు టోపీ



ఖైరతాబాద్, ఫిబ్రవరి 25 : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి సంతకం ఫోర్జరీ అయ్యింది. నిందితుడు అతడి డాక్యుమెంట్స్‌ను దుర్వినియోగం చేసి.. రుణం తీసుకొని వాయిదాలు కట్టకపోవడంతో విషయం వెలుగు చూసింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. మంగళ్‌హాట్‌కు చెందిన సయ్యద్ అహ్మద్ విద్యుత్ శాఖ ఉద్యోగి. అతడికి సుధీర్‌రెడ్డి అనే ఓ వ్యక్తి చార్టెడ్ అకౌంటెంట్‌గా పరిచయమయ్యాడు. ఐటీ చెల్లింపులు, తదితర లావాదేవీలు చేస్తానని, ఒరిజనల్ ఆధార్, పాన్‌కార్డు, ఇతర పత్రాలు ఇవ్వాలని కోరాడు. అతడి మాటలు నమ్మిన బాధితుడు ఆ పత్రాలను అప్పగించాడు. దీంతో అవే పత్రాలను సోమాజిగూడలోని బజాజ్ ఫైనాన్స్‌లో పెట్టి, సంతకాలు ఫోర్జరీ చేసి.. రూ.25 లక్షల రుణం తీసుకున్నాడు. కొంత కాలానికి రుణాలకు సంబంధించిన వడ్డీలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు సయ్యద్ అహ్మద్‌ను సంప్రదించారు. తనను సుధీర్ రెడ్డి మోసం చేశాడని బాధితుడు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విచ్చలవిడిగా కల్తీ పదార్థాలు

- రసాయనాలతో నకిలీ ఆహార పదార్థాల తయారీ
- శివారుల్లో తయారీ కేంద్రాలు..
- నగర నడిబొడ్డున విక్రయాలు
- ఇక్కడి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా
- గాలిలో ప్రజా ఆరోగ్య భద్రత

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న నిత్యావసర వస్తువులను కృత్రిమంగా తయారు చేసి.. కల్తీని ప్రజలకు విక్రయిస్తున్నారు. మరోపక్క నగరంలోని హోటళ్లలో కూడా కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారు. కల్తీ ఆహారపదార్థాల బారిన పడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నా.. అధికార యంత్రాంగం నిద్ర మత్తులో ఉన్నదని విమర్శలొస్తున్నాయి. ఇటీవలే సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్, ఈస్ట్‌జోన్ పోలీసులు కలిసి కాటేదాన్, నాగారం కేంద్రంగా తయారు చేస్తున్న నకిలీ కొబ్బరి నూనె, మసాల, కిరాణా సరకులకు సంబంధించిన గుట్టును రట్టు చేశారు. నగర శివారు ప్రాంతాల్లో రహస్యంగా ఈ నకిలీ వస్తువులను తయారు చేస్తూ.. బేగంబజార్ అడ్డాగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేస్తున్నారు. సబ్బులు, నూనెలు, జండూబామ్ తయారు చేస్తూ.. పేరున్న కంపెనీల స్టిక్కర్లను అతికించి విక్రయిస్తున్నారు. అలాగే, ఆహారపదార్థాల్లో ఉపయోగించే మాసాల దినుసుల్లోని గసగసాలు, మిర్యాలు, లవంగాలు, డ్రైఫ్రూట్స్, పిండి, బియ్యం.. అన్ని రకాల వస్తువులు నకిలీవి చేస్తున్నారు. వీటితో పాటు వేసవి కాలం వస్తుండటంతో మంచినీటిని కూడా కలుషితం చేసి విక్రయిస్తుంటారు. నకిలీ ఐస్‌క్రీమ్‌లు, నకిలీ కూల్ డ్రింక్‌లను కూడా తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. ఈ నకిలీ వస్తువుల విక్రయాలపై నిఘా పెట్టి, అరికట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు ఉన్నాయి. పోలీసులు, జీహెచ్‌ఎంసీలోని ఫుడ్‌సేఫ్టీ అధికారులకు ఎక్కడెక్కడ నకిలీ విక్రయాలు జరుగుతున్న వివరాలు తెలిసినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నకిలీలతో కొంత మంది టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూడా చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

బేగంబజార్ అంటేనే..!

బేగంబజార్‌లో తినే వస్తువులతోపాటు ఇతర సామగ్రిని కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. నిజాయితీగా వ్యాపారం చేసే వారికి.. ఈ నకిలీ వ్యాపారులు భారీ నష్టం కలిగిస్తున్నారు. అసలు వస్తువుల మాదిరిగానే నకిలీ వస్తువులు కూడా ఉండటంతో నినియోగదారులు గుర్తించలేక మోసపోతున్నారు. ఎవరైనా గుర్తించి ప్రశ్నిస్తే.. నకిలీవి కాదు.. అసలివే నని చెబుతున్నారు. అసలు వస్తువులను చూపించి దబాయిస్తున్నారు. నకిలీలకు పోలీసులు, రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నకిలీ వస్తువులు విక్రయించి.. వ్యాపారులు కోట్లకు పడగెత్తుతున్నారు. ఆ పదార్థాలు తిన్న సామాన్య ప్రజలు దవాఖానల పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని.. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కృత్రిమంగా తయారీ..!

సహజ సిద్ధంగా పొలాల్లో పండిన పంటల నుంచి వచ్చే ఆహార పదార్థాలను తినడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. అయితే, ఈ సహజ సిద్ధంగా పండే పంటల నుంచి వచ్చే ఆహారపదార్థాలు కాకుండా.. కొందరు కృత్రిమంగానే తయారు చేస్తున్నారు. ఇందుకు కొన్ని కెమికల్స్‌ను ఉపయోగిస్తున్నారు, హైడ్రోజన్ ఫెరాక్సైడ్ వంటి కెమికల్స్‌ను కలిపి.. ఈ నకిలీ వస్తువులు తయారు చేస్తున్నారు. జిలకర్ర, సాజిర, బాదం, లవంగాలు, ఇలాచీలు, గసగసాలు, మిర్యాలు, కర్రం పొడి, పసుపు, గోదుమ పిండి, నూడిల్స్.. ఇలా ఒకటేమిటి ఇంటిలోని వంట గదిలో ఉండే ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించే వస్తువులన్నీ నకిలీవి తయారు చేస్తున్నారు. మేమున్నామంటూ.. అప్పుడప్పుడు పోలీసులు దాడులు చేస్తుంటారు. ఏడాదికోసారి ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా.. మేం సైతం.. అంటూ దాడులు చేస్తుంటారు. పూర్తిస్థాయిలో మాత్రం అటు పోలీసులు, ఇటు ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవడంలేదన్న విమర్శలున్నాయి. రాజస్థాన్, గుజరాత్ నుంచి వచ్చిన వాళ్లే కృత్రిమంగా నకిలీ పదార్థాలు తయారు చేస్తూ.. విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి

క్రిప్టో టూ ఐఎన్ఆర్

- దుబాయ్‌లోని సైబర్‌నేరగాళ్లతో లింక్
- ఇద్దరు సైబర్‌ఛీటర్స్ అరెస్ట్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ): దుబాయ్‌లో ఉన్న సైబర్‌నేరగాళ్లతో చేతులు కలిపి.. క్రిప్టో కరెన్సీని రూపాయల్లోకి మారుస్తున్న ఇద్దరు ఖాతాదారులను సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగర అదనపు సీపీ (క్రైమ్స్) ఏవీ. రంగనాథ్ కథనం ప్రకారం.. గతేడాది అక్టోబర్‌లో నగరానికి చెందిన ఒక బాధితురాలికి పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో పరిచయమైన సైబర్‌నేరగాళ్లు యూట్యూబ్‌లో 'లైక్ అండ్ సబ్‌స్క్రైబ్' చేయాలని సూచించారు. ఆ తరువాత టెలిగ్రామ్ యాప్ ద్వారా ఒక లింక్‌ను పంపించారు. ఆ లింక్ క్లిక్ చేయడంతో మొదట్లో కొన్ని డబ్బులు వచ్చాయి. వాటిని చూసి నిజమని నమ్మిన బాధితురాలు.. సైబర్‌నేరగాళ్లు చెప్పినట్లు చేసి వాళ్ల చేతిలో రూ. 49,45,900 మోసపోయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఖాతాల లింక్‌తో..

దర్యాప్తులో భాగంగా జానీ జీ.ఎం. మ్యాన్‌వల్‌కు చెందిన బ్యాంకు ఖాతాల లింక్‌లు బయటపడ్డాయి. జానీ జీ.ఎం.మ్యాన్‌వల్‌కు దుబాయ్‌లో ఉండే రైసల్ అనే వ్యక్తి టెలిగ్రామ్ యాప్‌లో పరిచయమయ్యాడు. ప్రతి రోజు 3000 యూఎస్‌డీటీ నుంచి 4000 ఎస్‌డీటీలు బియాన్స్ వాలెట్‌కు పంపిస్తామని, వాటిని ఇండియన్ రూపాయల్లోకి మార్చి.. తమకు పంపిస్తే కమీషన్ ఇస్తామంటూ ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా కాసోస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కరెంట్ బ్యాంక్ ఖాతా తెరిచి దుబాయ్‌లో ఉండే రైసల్‌కు అప్పగించారు. రైసల్ ట్రేడర్స్ అనే పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను తయారు చేసి.. అందులో రైసల్ ఇస్లామ్, అబిను, జానీ, మ్యాన్‌వల్‌ను సభ్యులుగా యాడ్ చేశాడు. రైసల్ ఇస్లాం యూఎస్‌డీటీలను బినాన్స్ వాలెట్‌కు పంపి.. దాని స్క్రీన్ షాట్‌ను వాట్సాప్ గ్రూప్‌లో పెట్టడంతోనే దానిని రూపాయల్లోకి మార్చి మరో ఖాతా ద్వారా ఆ నగదును రైసల్‌కు తమ కమీషన్లు మినహాయించుకొని పంపిస్తున్నారు. జానీ జీ, మ్యాన్‌వల్‌కు చెందిన బ్యాంకు ఖాతాలు దేశంలోని సుమారు 50 సైబర్‌నేరాలతో లింక్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఈ ఇద్దరిని అరెస్ట్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311538

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523. NT-311956-All

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ఈరోజే ఇల్లు కట్టుకోవచ్చు - కాటేజ్/గెస్ట్‌హౌస్ కొరకు 1 గజం: రూ. 3,000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్)కు 2 కి.మీ., యాదగిరిగుట్టకు 4 కి.మీ. ఇండ్ల మధ్యలో... లిమిటెడ్ ప్లాట్లు మాత్రమే. A.ప్రవళిక, 9581478475. NT-319969

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319443-All

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313897-All

CHANGE OF NAME

★I, BURUGU PRABHAKAR S/o. BURUGU ANJAIAH R/o. H.No. 30-53/12/A Mogul Colony Old Safilguda, Neredmet, Medchal, TS my name changed as, PRABHAKAR GOUD BURUGU. For all future purpose. NT-Rajeev Palakurla

★I, Abdul Sattar Khan R/o. 4-25-46/12/1, wadi-e-suleman nagar, Rajendra Nagar, RR, TS. Changed my name from Abdul Sattar to Md Abdul Sattar Khan. For all future purpose. NT-311628

LOST

★I, JANGAM JHAIDEV GOUD, S/o. JANGAM NAMDEV GOUD, R/o. H.No. 16-11-16/N/86, Prashanth Nagar, Malakpet, Hyderabad-500036, TS. I have Lost my Passport. B.No. F890000, While travelling from Saroornagar to Kothapet on 21-02-2023, if found please contact: 9848499743. NT-319445

★I, GUNDA SAIBABA, S/o. GUNDA VIJAY RAMULU, R/o. H.No. 9-6-30, Street No-4, SGR Colony, Champapet, Hyderabad-500079, TS. I have Lost my Passport. B. No. P9315481, While travelling from Santhosh Nagar to IS Sadan On 21-02-2023, if found please contact: 9703987054. NT-319445

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34, Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L. : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

హాస్టల్‌లో యువకుడి ఆత్మహత్య

వెంగళరావునగర్, ఫిబ్రవరి 25: హాస్టల్‌లో ఉంటున్న ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.సతీష్ కథనం ప్రకారం.. ఏపీ విజయనగరానికి చెందిన జీవన్ కిశోర్(23) ఎంబీఏ పూర్తి చేశాడు. సాఫ్ట్‌వేర్ కోచింగ్ కోసం 10 రోజుల కిందట నగరానికి వచ్చాడు. అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతూ.. అక్కడే శివబాగ్ కాలనీలోని హ్యాప్పీ హోమ్స్ డీలక్స్ బాయ్స్ హాస్టల్లో ఉంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం భోజన సమయంలో గదిలో చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భోజనం అనంతరం గదికి వచ్చిన సహచరులు జీవన్ కిశోర్ ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించి.. పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమై ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మృతి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 25: ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై నరేశ్‌కుమార్ కథనం ప్రకారం.. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రాజ్‌మన్ రాజ్‌ధర్ (25) జీవనోపాధి కోసం నగరానికి వచ్చాడు. ప్రస్తుతం అతడు హిమాయత్‌నగర్‌లో నూతనంగా నిర్మించే ఓ భవనంలో మార్బుల్ టైల్స్ కటింగ్ పని చేస్తున్నాడు. ఆదివారం మామిడి చెట్టు ఎక్కి.. ఇనుప చువ్వతో మామిడి కాయలను తెప్పుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి చెట్టుపైనే ఉండిపోయాడు. ఇది గుర్తించిన వాచ్‌మన్ శ్రీనివాస్ ఆ భవనంలో పనిచేసే వారిని పిలిచి.. నిచ్చెన సహాయంతో రాజ్‌మన్ రాజ్‌ధర్‌ను కిందికి దించారు. అతడి నోటిలో నుంచి నురుగు రావడాన్ని గమనించి.. ఆటోలో గాంధీ దవాఖానకు తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందాడని ధ్రువీకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో యువతి..

మెహిదీపట్నం, ఫిబ్రవరి 25: అప్పుల బాధతో ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మెహిదీపట్నం మహారాజుల కాలనీ నివాసి శిరీష (32) ప్రైవేట్ ఉద్యోగి. అప్పుల బాధతో ఆమె ఆదివారం సాయంత్రం అద్దెకు ఉంటున్న ఇంట్లో చున్నీతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందకు దించి.. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి..

ఖైరతాబాద్, ఫిబ్రవరి 25 : గుర్తు తెలియని ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్ఐ శ్రీరాములు కథనం ప్రకారం.. ఈ నెల 24న ఖైరతాబాద్ కూరగాయల మార్కెట్ వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే అతడిని గాంధీ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఖైరతాబాద్ పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సైక్లింగ్ వినియోగిద్దాం.. కాలుష్యాన్ని కట్టడి చేద్దాం..!

హైదరాబాద్ సైక్లింగ్ రెవొల్యూషన్ ఆధ్వర్యంలో సైక్లింగ్ వినియోగాన్ని పోత్సహించాలని కోరుతూ సైక్లిస్టులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైక్లిస్టులు సాంత్వన, రవి తదితరులు పాల్గొన్నారు. కాలుష్యానికి కారణమయ్యే వాహనాల వినియోగం తగ్గించాలని కోరారు.

-సిటీబ్యూరో,ఫిబ్రవరి25(నమస్తే తెలంగాణ)

గ్రేటర్‌కు వర్ష సూచన

సిటీబ్యూరో, ఫిబ్రవరి 25 (నమస్తే తెలంగాణ) : ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లో రాగల 36గంటల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 32.8డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 22.1డిగ్రీలు, గాలిలో తేమ 53 శాతంగా నమోదైనట్లు వెల్లడించారు.

ఆపరేషన్ ముస్కాన్..

15మంది అరెస్టు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 25: వీధుల్లో భిక్షాటన చేయడంతోపాటు బాల కార్మికులుగా పనిచేస్తున్న బాలలను సంరక్షించేందుకు చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జూబ్లీహిల్స్ పోలీసులు 15 మంది చిన్నారులను పోలీసులు కాపాడారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ దాడుల్లో చిన్నారులతో భిక్షాటన చేయిస్తున్న తల్లులను, చంటిబిడ్డలను అదుపులోకి తీసుకుని పునరావాస కేంద్రానికి తరలించారు.

గంజాయి ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

సైదాబాద్, ఫిబ్రవరి 25 : వైజాగ్ నుంచి గంజాయి నూనె (హషీష్ ఆయిల్)ను తీసుకొచ్చి.. నగరంలో విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మలక్‌పేట ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ జె.గోపాల్ నాయక్ కథనం ప్రకారం.. మలక్‌పేట పీవీఆర్ సినిమా థియేటర్ సమీపంలో పాతమంచిర్యాలకు చెందిన డి.సాయి నవీన్ అనుమానాస్పదంగా సంచరిస్తుండగా.. అతడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా హషీష్ ఆయిల్‌తో ఉన్న 14 ప్లాస్టిక్ బాటిల్స్ లభించాయి. ఆ బాటిళ్లలో 70 గ్రాముల హాషీష్ ఆయిల్ ఉంది. అతడిని విచారించగా ఆయిల్ విక్రయిస్తున్నట్టు అంగీకరించాడు. అదేవిధంగా.. సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని.. తన మిత్రుడు సల్లం వినోద్‌తో కలిసి వ్యాపారం చేస్తున్నట్టు చెప్పాడు. దీంతో ఆ ఇంటిపై దాడిచేయగా.. అక్కడ 216 ప్లాస్టిక్ బాటిళ్లు లభించాయి. వాటి పరిణామం సుమారు కిలో 80 గ్రాముల వరకు ఉంటుంది. మంచిర్యాల జిల్లాకు చెందిన వీరిద్దరూ కలిసి గంజాయి ఆయిల్‌ను విశాఖపట్నం, ఆరకు నుంచి లీటర్‌కు రూ.60వేల చొప్పున తీసుకువస్తున్నారు. ఆ ఆయిల్‌ను ఐదు గ్రాముల చొప్పున ప్లాస్టిక్ బాటిళ్లలో నింపుతున్నారు. 5 గ్రాముల ఆయిల్‌ను రూ.మూడు వేల వరకు నగరంలో విక్రయిస్తున్నారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్దనుంచి 1,150 గ్రాముల హషీష్ ఆయిల్, రెండు సెల్‌ఫోన్లు, మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్టు తెలిపారు.

సలీంనగర్‌లో రహదారులపై పేరుకుపోయిన చెత్త

ఉప్పల్ సాయిరాం కాలనీ రహదారి పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు

##